సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కు కరెంట్ కట్

- భారీగా విద్యుత్ బకాయిలు ఉండడంతో కనెక్షన్ తొలగించిన సెస్ అధికారులు
- పలు ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ

వేములవాడ, జూలై 30: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు సెస్‌కు భారీగా విద్యుత్ బిల్లు బకాయిలు చెల్లించాలి. ఈ క్రమంలో మంగళవారం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కు కరెంట్ సరఫరాను తొలగించి, పలు కార్యాలయాకు నోటీసులుఇచ్చామని సెస్ ఏఈ సిద్ధార్థ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ₹2,53,094 బకాయి ఉన్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేశామని తెలిపారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ ₹3.24కోట్లు, వేములవాడ ఏరియా దవాఖాన ₹13.19లక్షలు, వేములవాడ రూరల్ తహసీల్ ఆఫీస్ ₹3.52లక్షలు, పీహెచ్‌సీ ₹3.1లక్షలు, ఎంపీడీవో ఆఫీస్ ₹52వేల బకాయిలు ఉన్నందున నోటీసులు జారీ చేశామని తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని ఆయన చెప్పారు.

రెండో విడుతలో 11,915మందికి రుణమాఫీ



రుణమాఫీ చెక్కును రైతులతో కలిసి ప్రదర్శిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- రుణమాఫీపై కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు

కలెక్టరేట్, జూలై 30: రుణమాఫీ రెండో విడుతలో భాగంగా జిల్లాలో 11,915 మంది రైతులకు ₹116కోట్ల రుణాలు మాఫీ కానున్నాయని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. రుణమాఫీ రెండో విడుత ప్రక్రియపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశహాల్‌లో రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులో కలిసి కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ హాజరయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రుల ప్రగంగాసాన్ని ఆసక్తి విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రుణమాఫీ మొదటి విడుత కింద లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న 23,785మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ₹167.4కోట్లు జమ చేసిందన్నారు. ప్రస్తుతం రెండో విడుతలో భాగంగా ₹లక్ష నుంచి ₹లక్షన్నర లోపు 11,915మంది రైతులకు సంబంధించి ₹116కోట్లు విడుదల చేసిందన్నారు. లబ్ధిదారుల రుణాలను రెన్యువల్ చేసుకుని, రుణమాఫీ సొమ్మును వారి సేవింగ్స్ ఖాతాలో జమ చేయాలని, ఇందుకోసం బ్యాంకు, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఏవో భాస్కర్, ఎల్‌డీఎం మల్లికార్జున్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, రైతులు ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారులు ఉన్నారు.

ఇల్లంతకుంటలో 1,525మందికి మాఫీ

ఇల్లంతకుంట, జూలై 30: రుణమాఫీ ప్రక్రియలో భాగంగా రెండు విడుతలో లక్ష నుంచి లక్షనర రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయగా, మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ విజయవంతమైందని మండల వ్యవసాయ అధికారి సురేశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో మొత్తం 1,525 మంది రైతులకు రెండో విడుతలో రుణమాఫీ అయినట్టు చెప్పారు.

కంటి పరీక్షలు

రుద్రంగి, జూలై 30: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గొడికార్ హిరోజి మాట్లాడుతూ, రేకుర్తి కంటి దవాఖాన వైద్యాధికారి మడేకర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. అవసరం ఉన్నవారికి రేకుర్తి కంటి దవాఖానలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్టు తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు బర్త్‌డే సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 120మంది విద్యార్థులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఇక్కడ జిల్లా క్యాబినెట్ సభ్యులు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ బండి యాదగిరి, సభ్యులు ఎర్రం గంగనర్సయ్య, మంచె రమేశ్, కోటగిరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, MOHAMMED RAHMAN, R/o. H.No. 5-44, Vill: Buggaram, Mandal: Buggaram, Dist: Jagityal, TS. Changed My Name to MAHAMMAD ABDUL RAHAMAN, S/o. Mohammad Rasul.
NT-331214

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వేములవాడ రూరల్: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

కోనరావుపేట: నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్లారెడ్డి, ఆశ కార్యకర్తలు

ముస్తాబాద్: పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఆశ కార్యకర్తలు

ఆశ కార్యకర్తల అరెస్ట్

చందుర్తి: మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

- చలో హైదరాబాద్‌కు తరలివెళ్తుండడంతో ముందస్తుగానే అదుపులోకి..
- గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికులు సైతం..

కోనరావుపేట/సిరిసిల్ల రూరల్/వేములవాడ రూరల్/ముస్తాబాద్/ఇల్లంతకుంట/చందుర్తి/వీర్నపల్లి, జూలై 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు వేర్వేరుగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా.. ప్రభుత్వం తమ సమస్యలపై ప్రస్తావించకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరగా, వారిని పోలీసులు ముందస్తు సమాచారంతో అరెస్ట్ చేశారు. కార్మికుల సమస్యలపై మాట్లాడకపోవడం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి మండిపడ్డారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల చెక్‌పోస్టు, వేములవాడ రూరల్, ఇల్లంతకుంట, వీర్నపల్లి మండల కేంద్రాల్లో ఆశ కార్యకర్తలు, చందుర్తిలో గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అక్రమ అరెస్టులను ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఆశ కార్యకర్తల మండల కన్వీనర్ సొల్లు శాంత, సీఐటీయూ మండలాధ్యక్షుడు నర్స య్య మండిపడ్డారు. కరోనా సమయంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఈఎస్ఐ, ఫీఎఫ్, టీఏడీఏతోపాటు రూ.5లక్షల బీమా సౌకర్యం, ప్రతినెల 2న జీతాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుంటే ధర్నాలు చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌కు తరలివెళ్తున్న కార్మికులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ కొండిగారి బాలెల్లు, లక్ష్మీ ఆధ్వర్యంలో మండ ల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సపాయి కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

వైద్య సాయం చేయండి

- రోడ్డు ప్రమాదంలో కుమారుడికి తీవ్ర గాయాలు
- ఇప్పటికే ₹13లక్షలు ఖర్చు
- కోలుకోవాలంటే మరో ₹6లక్షలు అవసరమన్న డాక్టర్లు
- సాయం చేయాలని తల్లి వేడుకోలు

దవాఖానలో చికిత్స పొందుతున్న అభినవ్

వీర్నపల్లి, జూలై 30: ఎనిమిదేళ్ల క్రితం భర్త మరణంతో ఆ ఇల్లాలు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. కన్న బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు బాధలన్నీ దిగమింగుతున్నది. కూలీ పనిచేసుకుంటూ పిల్లలను చదవించి మంచి భవిష్యత్తు చూపాలని తాపత్రయపడుతున్న తరుణంలో మరో కష్టమొచ్చింది. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కుమారుడి వైద్య చికిత్సకు సాయం అందించాలని వేడుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే.. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన న్యాత లావణ్య, దేవరాజు దంపతులకు ఇద్దరు కుమారులు అంజి, అభినవ్, కూతురు అశ్విత ఉన్నారు. దేవరాజు ఎనిమిదేండ్ల క్రితం బావిలో పడి మృతి చెందాడు. అప్పటి నుంచి లావణ్య కూలీ పనిచేసుకుంటూ పిల్లలను చదివిస్తుంది. 15రోజుల క్రితం చిన్న కుమారుడు అభినవ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ముఖంపై ఎముకలు, పక్కటెముకలు విరగడంతో కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చేర్పించారు. ₹13లక్షలు ఖర్చు చేసి శస్త్ర చికిత్స చేయించారు. అయినన యం కాకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. వైద్యానికి మరో ₹6లక్షలు అవసరమని వైద్యులు తెలుపగా, దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఫోన్‌పే నంబర్ల (949255 6580, 8500821611) వైద్యానికి సాయం అందించాలని వేడుకుంటున్నది.

మేనిఫెస్టో అమలు చేయాలి

వేములవాడరూరల్, జూలై30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను వెంటనే అమలు చేయాలని మధ్యాహ్నం భోజన పథక వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈవో ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ, కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లించాలని, మెనూ చార్జీలు రూ.20కి పెంచాలని, గ్యాస్, వంట సరుకులు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. అలాగే బుధవారం నిర్వహించ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గోదాంలలో తనిఖీలు

సిరిసిల్ల రూరల్, జూలై 30: తంగళ్లపల్లి మండలం సారంపల్లి శివారులోని పౌరసరఫరా శాఖ గోదాంలలో మంగళవారం రాత్రి కరీంనగర్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. పౌర సరఫరా గోదాంలలో నుంచి సక్రమంగా బియ్యం సరఫరా జరుగుతున్నదా అనే విషయంపై విస్తృత తనిఖీలు చేశారు. విజిలెన్స్ అధికారి దినేష్‌రెడ్డి బృందం రాత్రి వరకు తనీఖీలు నిర్వహించారు.కాగా ఈ దాడుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

చలో హైదరాబాద్

సిరిసిల్ల రూరల్, జూలై 30: సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో మంగళవారం నిర్వహించిన మౌన దీక్షకు జిల్లా స్పెషల్ టీచర్లు, పెన్షనర్ల జేఏసీ నాయకులు తరలివెళ్లారు. ఇక్కడ జేఏసీ కన్వీనర్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు మధుకర్ రావు, కోకన్వీనర్లు రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆనందరెడ్డి, దేవయ్య, శనిగరం అశోక్, గాజుల ప్రతాప్, హనుమంతరెడ్డి, రమేశ్, ఎండీ రియాజుద్దీన్, ఎస్ రాధాకిషన్, రాజేశ్వర్‌రావు, రామారావు, రాజన్న, జనార్దన్, రామారావు, అంజయ్య, భాస్కర్,గోవర్దన్, భూం రావు, దేవరాజం, తదితరులు ఉన్నారు.

తొమ్మిదో రోజుకు చేరిన నేతన్నల దీక్షలు

రాజన్న సిరిసిల్ల, జూలై 30 (నమస్తే తెలంగాణ): మరమగ్గాల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరుతూ సిరిసిల్ల నేతన్నలు చేపట్టిన రిలేదీక్షలు మంగళవారంతో తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల (జేఏసీ) ఆధ్వర్యంలో దీక్షను పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఆడెపు భాస్కర్, తాటిపాముల దామోదర్, బొట్ల వెంకటస్వామి, దూడం శంకర్, గోవిందు రవి ప్రారంభించారు. ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు చేయూతనివ్వాలని, పెండింగ్ బకాయిలతోపాటు కొత్త ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. దీక్షలో యారన్ అసోసియేషన్ అధ్యక్షుడు పిస్క మధు, భారత్ శ్రీనివాస్, ఎర్రగుంట మహేశ్, సత్యనారాయణ, దేవదాస్, వేణు, మహేశ్, రమేశ్, రాయమల్లు, లింగం పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

వేములవాడరూరల్, జూలై30: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కార్పొరేట్ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యనందించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ మండలం చీర్లవంచ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో వసతులు, సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత కిచెన్, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఇక్కడ హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్: డ్రైవర్లను సన్మానిస్తున్న ఎంవీఐ వంశీధర్

ప్రమాదాల నివారణలో డ్రైవర్లే కీలకం

వేములవాడ రూరల్, జూలై 30: ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్రే కీలకమని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించగా, డిపో మేనేజర్ శ్రీనివాస్, ఎంఈవీ వంశీధర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, అతివేగం, మొబైల్ మాట్లాడుతూ బస్సులు నడపడం ప్రమాదాలకు ముఖ్య కారణమన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లు వెంకటస్వామి, మురళీధర్, జీఆర్‌రెడ్డిని సత్కరించారు.

సిరిసిల్ల డిపోలో ..

కలెక్టరేట్, జూలై 30: టీజీఆర్టీసీ ఆధ్వర్యంలో సిరిసిల్ల డిపోలో ఎంవీఐ వంశీధర్ ఆధ్వర్యంలో ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా చేరవేసిన డ్రైవర్లు ఎం గణపతి, బీ మోహన్, కే ఎస్ బాలరాజును సత్కరించారు. ఇక్కడ డిపో మేనేజర్ ఏ ప్రకాశ్‌రావు, సూపరింటెండెంట్లు శ్రీనివాస్, వేణు, తదితరులు ఉన్నారు. అలాగే డిపోలో ఆవరణలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎన్ సుచిరిత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇక్కడ డీఆర్‌ఎంవో భూపతిరెడ్డి, డీఎం ప్రకాశ్‌రావు, తదితరులు ఉన్నారు. తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాలతో డీఎం ఆధ్వర్యంలో డిపోలోని డ్రైవర్ల కుటుంబ సభ్యులతో ప్రమాద రహిత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

నేతన్నల 'త్రిఫ్ట్' నిధులు విడుదల

రాజన్న సిరిసిల్ల, జూలై 30 (నమస్తే తెలంగాణ): నేతన్నల పొదుపు పైసలను ప్రభుత్వం విడుదల చేసింది. నేతన్నలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ త్రిఫ్ట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే 2023నుంచి 2024వరకు నేతన్నలకు రావాల్సిన ₹2కోట్ల 64లక్షల 62వేలు విడుదలైనట్లు చేనేత జౌళీశాఖ ఏడీ మిట్టకోల సాగర్ తెలిపారు. విడుదలైన నిధులు రెండు రోజుల్లో నేతన్నల ఖాతాల్లో జమ చేయనున్నట్టు వెల్లడించారు.

మ్యాక్ సొసైటీ అధ్యక్షుడిగా గోవింద్ భాస్కర్

గోవింద్ భాస్కర్

గాంధీచౌక్, జూలై30: సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల పరస్పర సహకార పరపతి సంఘ ఎన్నికలను మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా గోవింద్ భాస్కర్, ఉపాధ్యక్షుడిగా విద్యాసాగర్ రావు ఎన్నికయ్యారు. గెలుపొందిన వారికి సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సదానందం, సీనియర్ న్యాయవాదులు ఉమాశంకర్, మోహన్‌కుమార్, వసంతం, రవీందర్ రావు, భాస్కర్‌రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

కస్తూర్బాలో ఇంటర్వ్యూలు

ముస్తాబాద్, జూలై 30: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు వంట చేసేందుకు వంట మనిషి నియామకం కోసం మంగళవారం త్రిసభ్య కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఒక్క పోస్టు కోసం మండలంలోని 30మంది దరఖాస్తు చేసుకోగా 17మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో రాజేందర్, ఎంఈవో బాన్నాజీ, తదితరులు ఉన్నారు.

'ఏకలవ్య'ను సందర్శించిన అదనపు కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, జూలై30: దుమాల మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ తనిఖీ చేశారు. మంగళవారం స్కూల్‌ను సందర్శించి మెస్‌లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం వివరాలను తెలుసుకున్నారు.

మంచినీటి పథకం పనుల పరిశీలన

బోయినపల్లి, జూలై 30: మండల కేంద్రంతోపాటు కోరెం, పలు గ్రామాల్లో తాగునీటి సరఫరాను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ లక్ష్మణ్‌రావు మంగళవారం పరిశీలించారు. వారం రోజులుగా వర్షాలు పడడంతో మంచినీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉన్నాయే అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని కోరారు.

శాంతి భద్రతలు పరిరక్షించాలి

కోనరావుపేట, జూలై 30: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లోని పరిసరాలు, రికార్డులను మంగళవారం ఆమె పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం నిజామాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా, విచారణ చేపట్టారు. ఇక్కడ ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

అటవీ అధికారులను అడ్డుకున్న పోడు రైతులు

వీర్నపల్లి, జూలై30: భూక్యాతండా పరిధి రాశిగుట్టతండా అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ చేయడానికి వచ్చిన అటవీశాఖ అధికారులను పోడు రైతులు అడ్డుకున్నారు. సుమారు 25ఎకరాల అటవీ భూమిలో తండాకు చెందిన పలు కుటుంబాలు ఇటీవల పత్తి సాగు చేశారు. సమాచారం తెలుసుకున్న అటవీ సిబ్బంది ఆ ప్రాంతంలో ప్లాంటేషన్ పనులు మొదలుపెట్టారు. సుమారు ఏడెకరాల వీస్తీర్ణంలో మొక్కలు నాటగా, మిగిలిన పనులు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం పత్తికి మందు వేస్తున్న గిరిజనులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున గిరిజనులు అక్కడికి చేరుకొ ని, అటవీ శాఖ అధికారులతో వాగ్వాదానికి దిగారు. మాటమాట పెరిగి ఘర్షణ వాతవారణం నెలకొనడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడి నుంచి గిరిజనులను పంపించివేశారు. అటవీ భూమిని అక్రమించి, విధులకు ఆంటంకం కలిగించిన పలువురు పోడు రైతులపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, 16మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎల్లాగౌడ్ తెలిపారు.

భూ వివాదంపై ఫిర్యాదు

కోనరావుపేట, జూలై30: బావుసాయిపేటలో భూవివాదంతో పలువురు ఠాణాలో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని సర్వే నంబర్‌లో (18/B/1/1/1) ఎకరం 20గుంటల భూమిని చీటి రామంచందర్‌రావుకు జీతం ఉన్నందున 117 మాదిగ కుటుంబాలకు వంద ఏళ్ల క్రితమే ఇచ్చారన్నారు. కానీ ఇదే భూమిని తిక్కల పోశయ్య ఇటీవల సాగు చేశాడని, దీంతో తమ భూమిని ఇప్పించాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ ఆంజనేయులును వివరణ కోరగా, ఇరువురి వద్ద నుంచి ఫిర్యాదు వచ్చిందని, క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్టు వెల్లడించారు.

బీసీలను విస్మరించిన ప్రభుత్వం

కలెక్టరేట్/ముస్తాబాద్, జూలై 30: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను విస్మరించిందని.. వెంటనే బీసీ డిక్లరేషన్‌లోని హామీలను అమలు చేయాలని రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్‌కు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడంపై మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎదుట ధర్నా చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండల బీసీ సంఘం నాయకులు ముస్తాబాద్‌లో డిమాండ్ చేశారు.

వాహనాలను కండిషన్‌లో ఉంచండి

శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎస్పీ అఖిల్ మహాజన్

- డ్రైవర్లంతా జాగ్రత్తలు పాటించాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లాలో పోలీస్ వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు

సిరిసిల్ల రూరల్, జూలై 30: పోలీస్‌స్టేషన్ల వారీగా ఉన్న వాహనాలను సొంత వాటి మాదిరిగా చూసుకుంటూ.. నిత్యం కండిషన్‌లో ఉంచాలని.. సక్రమంగా మెయింటనెన్స్ చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ వాహన డ్రైవర్లకు సూచించారు. తంగళ్లపల్లి మండలం తాడూరులోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం జిల్లాలోని పోలీస్ అధికారుల వాహనాల డ్రైవర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డ్రైవర్లకు పలు సూచనలు అందించారు. విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ వాహన డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. వాహనాలను కండిషన్‌లో ఉంచిన డ్రైవర్లకు ప్రశం సాపత్రాలు అందించారు. ఇక్కడ ఆర్ఐ మ ధుకర్, యాదగిరి, ఆర్ఎస్ఐ రాజు ఉన్నారు.

పోలీస్ వాహనాల పాత సామగ్రికి వేలం

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆగస్టు 7న పోలీస్ వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఇంజిన్ ఆయిల్, పాత సామగ్రిని వేలం వేస్తున్నామని ఎస్పీ అఖిల్‌మహాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 7న ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు ఆధార్‌కార్డు, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో హాజరు కావాలని కోరారు. వేలంలో పాల్గొనే వారు ఆర్ఐ (ఎంటీవో) 87126-56428 సంప్రదించాలని సూచించారు.

ఆలయాల్లో చోరీకి పాల్పడుతున్న దొంగ అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, జూలై 30: కొంతకాలంగా ఆలయాల్లో చోరీకి పాల్పడుతున్న దొంగను సీసీ కెమెరాల సాయంతో పోలీసులు పట్టుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్‌కు చెందిన బుద్దుల యుగంధర్ కూలీ పనితోపాటు వ్యాన్ డ్రైవర్‌గా పని చేసేవాడు. మద్యానికి, జల్సాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం 2010-18 వరకు చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లొచ్చాడు. ఈ నెల 26న గంభీరావుపేట మండలం గోరంటాల శివారులోని సాయిబాబా ఆలయంలో బొప్పాపూర్ శివారులోని పెద్దమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో చోరీలు జరిగాయి. ఇందుకు సంబంధించి సీసీ కెమెరాల పుటేజీని పలువురు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ క్రమం